విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.13 .10.2017.

## మహిళా న్యాయవాదిపై దాడి కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

ది.10.10.17 వ తేదిన విజయవాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి బంకా కామరాజు వీధికి చెందిన మహిళా న్యాయవాది శ్రీమతి బాయన కామరాజు వెంకట రమణి అనే మహిళ తనపై ఆస్థివిషయమై హత్యాయత్నం జరిగినట్లు ఇచ్చిన రిపోర్టుపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులు 1. గొల్లపాలెం గట్టుకు చెందిన బంకా శివ (37), 2. చిట్టినగర్‌కు చెందిన బంకా గణేష్ (35) మరియు 3. బంకా శ్రీను (48)లను ది.13.10.17న టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో బాధితురాలిపై దాడికి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి విచారించగా ఈ క్రింది విషయములు వెల్లడయ్యాయి. బాధితురాలు అయిన బాయన కామరాజు వెంకట రమణికి ఈ కేసులో నిందితుడైన బంకా గణేష్ సమీప బంధువు అవుతాడు. వారసత్వ ఆస్తుల పంపకాలకు సంబంధించి వెంకటరమణి మరియు బంకా గణేష్‌కు మధ్య గత కొంత కాలం నుండి కోర్టులో వివాదాలు నడుస్తున్నాయి. బంకా గణేష్ సదరు వివాదంలో ఉన్న ఆస్తులు అమ్ముతానని కొంత మంది వ్యక్తుల నుండి లక్షలలో అడ్వాన్స్ తీసుకుని అగ్రిమెంట్‌లు తీసుకోవడం జరిగింది. డబ్బులు ఇచ్చిన వారు ఆస్థిని రిజిస్ట్రేషన్ చేయమని లేదా తమ డబ్బులను తిరిగి ఇవ్వమని గణేష్‌ను వత్తిడి చేస్తున్నారు. దానిపై గణేష్ తనకు బాబాయి వరుస అయిన బంకా శ్రీనును లాయరు రమణీతో మాట్లాడి రాజీ చేయమని అడిగినాడు. కాని ఇద్దరి మధ్య రాజీ కుదరలేదు గణేష్‌కు డబ్బులు ఇచ్చిన వారి నుండి వత్తిడి పెరగటంతో బంకా శ్రీనుతో కలసి కుట్ర చేసి బాయన రమణీని చంపాలని నిర్ణయించుకున్నాడు. దానిపై శ్రీను 10 రోజుల క్రితం తన స్నేహితుడైన బంకా శివను కోమలవిలాస్ సెంటర్‌కు పిలిపించుకుని శివకు విషయము చెప్పి రమణీని చంపమని రూ.10 వేలు అడ్వాన్స్ ఇచ్చి పని పూర్తి అయిన తరువాత లక్షరూపాయిలు ఇస్తానని చెప్పినాడు. బంకా శివపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉంది.

ఈ నేపథ్యంలో శివ తనతోపాటు పాత కేసులలో ముద్దాయిలైన రామవరప్పాడుకు చెందిన పోతనబోయిన ప్రభుకిరణ్ మరియు సుమల బాలరాజులతో కలసి ది.10.10.17న ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో బంకా కామరాజు వీధిలో నివాసముంటున్న బాయిన వెంకట రమణి ఇంటికి వెళ్ళి, ఆమెను హత్యచేయుటకు బంకా శివ, ప్రభుకిరణ్‌లు వెళ్ళిగా బాలరాజు రోడ్డుమీద కాపలా కాస్తుండగా బంకా శివ, ప్రభుకిరణ్‌లు ఇంటిలోకి వెళ్ళి ఆమెపై దాడి చేయగా ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు రాగా వారు అక్కడనుండి పారి పోయినారు.

జరిగిన సంఘటనకు సంబంధించి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు బాయన కామరాజు వెంకట రమణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా ఈ కేసులో నిందితులైన బంకా శివ (37), బంకా గణేష్ (35) మరియు బంకా శ్రీను (48)లను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసులో పరారీలో ఉన్న ప్రభుకిరణ్ మరియు బాలరాజులను అరెస్ట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

-- xx --